వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రాధాన్యం: మంత్రి పొన్నం

సైదాపూర్ రైతువేదికలో ప్రసంగిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

సైదాపూర్, ఆగస్టు 10: వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని దుద్దనపల్లి, సైదాపూర్ రైతువేదికల్లో రైతులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ, వ్యవసాయ అనుబంధ రంగాలైనా పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం వంటి వాటిని ఏర్పాటు చేసుకునేందుకు రైతులు ఆసక్తి చూపితే బ్యాంకు రుణాలు ఇప్పించి ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. ప్రతి రైతునూ లక్ష్యాధికారి చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇక్కడ ఆర్డీవో రమేశ్, సింగిల్‌విండో చైర్మన్లు కొత్త తిరుపతి రెడ్డి, బిల్లా వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ మంజుల, ఎంపీడీవో యాదగిరి, ఏవో వైదేహి తదితరులున్నారు.

కుక్కల బెడద నివారణపై దృష్టి పెట్టాలి

కార్పొరేషన్, ఆగస్టు 10: కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలో కుక్కల బెడదల నివారణపై దృష్టి పెట్టాలని నగర కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. శనివారం నగరపాలక సంస్థలోని జంతు జనన నియంత్రణ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. కుక్కలకు చేపడుతున్న ఏబీసీ ఆపరేషన్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటి వరకు నగరంలో 86 కుక్కలను పట్టుకోగా, ఇందులో 59 కుక్కలకు యానిమల్ బర్త్ కంట్రోల్ ఆపరేషన్ చేయించామని తెలిపారు. మిగతా వాటికీ త్వరలోనే పూర్తి చేయిస్తామని చెప్పారు. నగరంలో కుక్కల బెడదను నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ వేణుమాధవ్, అధికారులు పరశురాం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై గుంతలు పూడ్చాలి

కోతిరాంపూర్ రోడ్‌లో గుంత వద్ద నిరసన తెలుపుతున్న సీపీఐ నగర కార్యదర్శి సురేందర్‌రెడ్డి, కాలనీ వాసులు

తెలంగాణచౌక్, ఆగస్టు 10 : నగరంలోని ప్రధాన రహదారులపై ప్రమాదకరంగా మారిన గుంతలను పూడ్చాలని సీపీఐ నగర కార్యదర్శి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పైడిపల్లి రాజు డిమాండ్ చేశారు. శనివారం కోతిరాంపూర్ చౌరస్తా రోడ్‌పై గల గుంత వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నగరంలో స్మార్ట్ సిటీ పథకంతో నిర్మించిన రోడ్ల పక్కన గల గుంతలను పూడ్చకుండా వదిలేశారని ఆరోపించారు. ద్విచక్ర వాహనదారులు, బాటసారులు గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. నగర పాలక సంస్థ అధికారులు స్పందించి, గుంతలను పూడ్చాలని, లేని యెడల సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

పుంజాల చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు

మధురానగర్‌లో శివశంకర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

ఘనంగా శివశంకర్ జయంతి

విద్యానగర్, ఆగస్టు 10 : మాజీ కేంద్ర మంత్రి పుంజాల శివశంకర్ జయంతి సందర్భంగా తెలంగాణ మున్నూరు కాపు ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నివాళులర్పించారు. భగత్ నగర్‌లోని బృందావన్ గార్డెన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కామ సతీశ్ పటేల్, రాష్ట్ర కోశాధికారి మామిడి రమేశ్ పటేల్, రాష్ట్ర నాయకులు నుగిళ్ల కిషన్ పటేల్, పసుల రవికుమార్ పటేల్, జిల్లా నాయకులు పుల్లెల సుధీర్ పటేల్, శ్రీగిరి శ్రీనివాస్ పటేల్, వంగ సుధాకర్ పటేల్, గాజు నాగులు పటేల్, పెరుక నర్సయ్య పటేల్, దాసరి రాజన్ బాబు పటేల్, మహేందర్ పటేల్, పత్తెం శ్రీనివాస్ పటేల్, పత్తెం మధుబాబు పటేల్, సురేశ్ కుమార్ పటేల్, మొండయ్య పటేల్, పోచయ్య పటేల్, రజిత పటేల్ తదితరులు పాల్గొన్నారు.

మధురానగర్‌లో..

గంగాధర, ఆగస్టు 10: మాజీ కేంద్ర మంత్రి పుంజాల శివశంకర్ 95వ జయంతి వేడుకలను మండల మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని మధురానగర్ చౌరస్తాలో శివశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మడ్లపెల్లి శ్రీనివాస్, వైద భూపతి, వేముల భాస్కర్, వేముల అంజి, రాసూరి మల్లేశం, వేముల రవీందర్, సామయంతుల శ్రీనివాస్, వాసాల గంగాధర్, గంట కిషన్, జంగిలి మహేందర్, పెంచాల చందు, పెరుక గవాస్కర్, వేముల గంగయ్య, తూము రాజ్‌కుమార్, పెంచాల మల్లేశం, పెంచాల కనకయ్య, వాసాల భూపతి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడిని అక్కున చేర్చుకున్న వీర మాధవ్

వృద్ధుడిని వీర మాధవ్‌కు అప్పగిస్తున్న సీఐ

విద్యానగర్, ఆగస్టు 10: ఇద్దరు కూతుళ్లు ఉన్నా పోషించేందుకు ముందుకు రాకపోవడంతో వీబీ ఫౌండేషన్ చైర్మన్ సీపెల్లి వీరమాధవ్ నేనున్నానని ముందుకు వచ్చారు. వన్ టౌన్ సీఐ సరిలాల్ చొరవతో తన వీరబ్రహ్మేంద్రస్వామి అనాథ వృద్ధుల ఆశ్రమంలో చేర్చుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పెద్దపేటకు చెందిన ఇల్లందుల లింగయ్య గౌడ్ కరీంనగర్ బస్టాండ్‌లో తచ్చాడుతుండగా కరీంనగర్ వన్‌టౌన్ సీఐ కంట బడ్డారు. లింగయ్య గౌడ్‌ను విచారించగా కన్నీళ్లు పెట్టుకుని తన వివరాలు చెప్పుకొన్నారు. తనకు ఇద్దరు కూతుళ్లు అని, తనను పోషించేందుకు ఎవరూ ముందుకు రావడం లేదని గోడు వెళ్లబోసుకున్నారు. చలించిన సీఐ వెంటనే వీర మాధవ్‌కు సమాచారం అందించగా, ఆయన వీరబ్రహ్మేంద్ర అనాథ ఆశ్రమంలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా వీర మాధవ్‌ను సీఐ అభినందించారు. వీర మాధవ్ మాట్లాడుతూ, ఇలాంటి నిరాదరణకు గురైన వృద్ధులు, ఎవరూ లేని అనాథలైనా కనిపిస్తే తనకు (9949914242) సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ట్రిపుల్ ఐటీకి ఎంపిక

చొప్పదండి, ఆగస్టు 10: పట్టణానికి చెందిన ఎన్నం మణిచరణ్ బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యాడు. సిరిసిల్లలోని బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో 10వ తరగతి పూర్తి చేసిన అతడు, స్పోర్ట్స్ కోటాలో ట్రిపుల్ ఐటీలో సీటు సాధించాడు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

గంగాధర, ఆగస్టు 10: సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణను అమల్లోకి తీసుకురావాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కోరారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ శనివారం మండలంలోని మధురానగర్ చౌరస్తాలో ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుంచి చౌరస్తా వరకు 500 మంది డప్పు కళాకారులతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, పటాకులు కాల్చారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం స్వామి, మల్యాల వినయ్‌సాగర్, చిలుముల రాజయ్య, లింగాల దుర్గయ్య, దోమకొండ మల్లయ్య, గంగాధర కుమార్, కొలెపాక స్వామి, గంగాధర రవి, గడ్డం నర్సయ్య, గంగాధర శంకర్, ద్యావ సంజీవ్, మామిడిపెల్లి అఖిల్, గంగాధర వేణు, గంగాధర నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

మధురానగర్‌లో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కార్పొరేషన్, ఆగస్టు 10: కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు శనివారం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తన క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. 1,221 మంది లబ్ధిదారులకు రూ. 3.43 కోట్ల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో భరోసా ఇస్తున్నదన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఓటర్ల నమోదుకు మరో అవకాశం

కలెక్టరేట్, ఆగస్టు 10 : కేంద్ర ఎన్నికల సంఘం ఓటరు జాబితా సవరణకు శ్రీకారం చుట్టబోతున్నది. ఇందులో భాగంగా కొత్త ఓటర్ల నమోదుకు కూడా అవకాశం కల్పిస్తూ, శనివారం ఉత్తర్వులు విడుదల చేసింది. జనవరి 2025 వరకు పద్దెనిమిదేళ్లు నిండబోయే యువత కూడా జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవచ్చంటూ తెలిపింది. జాబితా సవరణ ప్రక్రియ ఈనెల 20న ప్రారంభం కానుండగా, అక్టోబర్ 29న ముసాయిదా జాబితా, జనవరి 6న తుది ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు పేర్కొంది. ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 18 వరకు బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికీ వెళ్లి, ఆయా ఇళ్లల్లోని ఓటర్ల వివరాలు పరిశీలించనున్నారు. ఎంత మంది ఓటర్లున్నారు. ప్రస్తుతం వారంతా నివసించే ప్రాంతాల వివరాలు, పోలింగ్ కేంద్రానికి ఆయా ఇళ్లు ఎంత దూరంలో ఉన్నాయి. ఇంట్లో 18 ఏళ్లు నిండిన వారు ఎంత మంది ఉన్నారనే వివరాలు సేకరించనున్నారు. అక్టోబర్ 28 నాటికల్లా పూర్తి వివరాలు సేకరించి, 29న ముసాయిదా ఓటరు జాబితా వెలువరించనున్నారు. అనంతరం పరిశీలన, మార్పులు, చేర్పులకు మరోసారి అవకాశం కల్పిస్తూ, నవంబర్ 29 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. డిసెంబర్ 24లోగా వీటిని మరోసారి పరిశీలించి, 2025 జనవరి 6న తుది ఓటర్ల జాబితా ప్రచురించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారులు పేర్కొంటున్నారు. కాగా, స్థానిక సంస్థల ఎన్నికలు ఈలోపే జరిగితే పార్లమెంట్ ఎన్నికలకు వినియోగించిన ఓటర్ల జాబితా ప్రకారమే ఎన్నికలు జరుపనున్నట్లు స్పష్టం చేస్తున్నారు.

ఉద్యోగ విరమణ ప్రయోజనాల పెంపుపై ప్రకటన చేయాలి

కలెక్టరేట్, ఆగస్టు 10 : అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు అందజేసే ఉద్యోగ విరమణ ప్రయోజనాల పెంపుపై అధికారిక ప్రకటన చేయాలని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సంక్షేమ సంఘం జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం నగరంలోని ఆసంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు కె.శైలజ మాట్లాడుతూ, ఉద్యోగ విరమణ ప్రయోజనాలు రెండింతలు చేస్తామంటూ మంత్రి సీతక్క చేసిన ప్రకటన స్వాగతించదగినదే అయినా, లిఖితపూర్వకంగా ఉత్తర్వులు వెలువరించాలన్నారు. అధికారంలోకి రాగానే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఏ ఒక్క సమస్య కూడా పరిష్కరించకపోవడం శోచనీయమన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం టీచర్లకు రూ.రెండు లక్షలు, ఆయాలకు రూ.లక్ష అందజేస్తామని చేసిన ప్రకటనకు అనుగుణంగా, గత నెల నుంచి విరమణ పొందిన వారికి సత్వరమే ఆర్థిక ప్రయోజనాలు కలిగించాలన్నారు. సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామల, అంగన్‌వాడీ టీచర్లు రమ, జానకి, లక్ష్మి, పద్మతో పాటు 30మంది పాల్గొన్నారు.

కొత్త ఆర్వోఆర్ ముసాయిదా బిల్లుపై నేడు చర్చ

కలెక్టరేట్, ఆగస్టు 10 : నూతన రెవెన్యూ ముసాయిదా బిల్లుపై ఆదివారం చర్చాగోష్ఠి నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లాశాఖ తెలిపింది. కలెక్టరేట్ ఆడిటోరియంలో ఉదయం 10.30 గంటలకు మొదలయ్యే ఈ కార్యక్రమంలో టీసెస రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు రెవెన్యూ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర శాఖల అధికారులు, సీనియర్ న్యాయవాదులు, రైతు సంఘాలు, రియల్ ఎస్టేట్ ప్రతినిధులు పాల్గొంటారని ఆ సంఘం ప్రతినిధి సుధాకర్ పేర్కొన్నారు. మేధావులు, విశ్రాంత రెవెన్యూ ఉద్యోగులు, ఔత్సాహిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని శనివారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు.

అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో 'మేనేజ్‌మెంట్ క్లబ్'

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రవీందర్‌రెడ్డి, మనోహర్

కమాన్‌చౌరస్తా, ఆగస్టు 10: జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో 'మేనేజ్‌మెంట్ క్లబ్'ను కళాశాల కరస్పాండెంట్ వీ రవీందర్ రెడ్డి శాతవాహన యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ హెచ్‌వోడీ ప్రొఫెసర్ మనోహర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వి.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ క్లబ్ ఏర్పాటు ద్వారా జరిగే ఆక్టివిటీస్ వల్ల విద్యార్థులు చదువుతో పాటు అదనపు నైపుణ్యాలను మెరుగు పరుచుకోవడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో జరిగే పోటీల్లో చాంపియన్ షిప్, మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగావకాశాలు పొందవచ్చని తెలిపారు. ప్రొఫెసర్ మనోహర్ మాట్లాడుతూ, వ్యాపార, మేనేజ్‌మెంట్ రంగంలో పోటీని తట్టుకొనేలా కళాశాల విద్యార్థినులను తీర్చిదిద్దడం కోసం అల్ఫోర్స్ యాజమాన్యం మేనేజ్ మెంట్ క్లబ్ ఏర్పాటు చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మేనేజ్‌మెంట్ హెచ్‌వోడీ, అధ్యాపకులు, నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

బూర్ల వెంకటేశ్వర్లుకు సినారె పురస్కారం

కమాన్‌చౌరస్తా, ఆగస్టు 10: హైదరాబాద్‌కు చెందిన మహాకవి సినారె సాహిత్య కళాపీఠం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని శనివారం జరిగిన కార్యక్రమంలో కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాలలో తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న బూర్ల వెంకటేశ్వర్లు సినారె పురస్కారాన్ని అందుకున్నారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి, సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు డాక్టర్ నందిని సిధారెడ్డి, నేటి నిజం పత్రిక సంపాదకుడు బైస దేవదాసు, భాషా సాంస్కృతిక మండలి అధ్యక్షుడు డాక్టర్ గంటా జలేందర్ రెడ్డి, సామాజిక సేవకుడు దాసరి దయానంద్ రెడ్డి, కళాపీఠం అధ్యక్షుడు మల్లేకేడి రాములు, సమన్వయ కర్త పోరెడ్డి రంగయ్య చేతుల మీదుగా పురస్కారాన్ని బూర్ల స్వీకరించారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీతకు పలు సాహితీ సంస్థల బాధ్యులు అభినందనలు తెలిపారు.

'సుద్దముక్క' ద్వితీయ సంపుటి ఆవిష్కరణ

కమాన్‌చౌరస్తా, ఆగస్టు 10 : ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ నలిమెల భాస్కర్ రచించిన 'సుద్దముక్క' ద్వితీయ సంపుటిని సాహితీసోపతి ఆధ్వర్యంలో ఫిలింభవన్‌లో ఆవిష్కరించారు. ఇటీవల మరణించిన రచయిత, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ బండారి అంకయ్యకు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. కవి అన్నవరం దేవేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు నగునూరి శేఖర్, విశ్రాంత జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అన్నాడి గజేందర్ రెడ్డి, భాస్కర్ బాల్య మిత్రుడు వేముల సత్యనారాయణ, కవులు, రచయితలు నంది శ్రీనివాస్, కందుకూరి అంజయ్య, కేఎస్ అనంతాచార్య, గాజుల రవీందర్, గాజోజు, నాగభూషణం, కూకట్ల తిరుపతి, విలాసాగరం రవీందర్, సమన్వయ కర్తలు సీవీ కుమార్, దామరకుంట శంకరయ్య, కవి జూకంటి జగన్నాథం, భాస్కర్ గ్రామ వాసి లింగన్న, కథా రచయిత పెద్దింటి అశోక్ కుమార్, ఉపాధ్యాయులు, సాహిత్యాభిమానులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ రచయితల వేదిక, సాహితీ సోపతి కార్యక్రమాల నిర్వహణకు అక్కెపెల్లి బాల్ రెడ్డి యాభైవేల రూపాయలను నిర్వాహకులకు అందించారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కవులు, రచయితలు

తెలుగు భాషకే ఆభరణం అవధానం

కమాన్‌చౌరస్తా, ఆగస్టు 10 : తెలుగు భాషకు అవధానం ఒక ఆభరణం అని, ఇది ఏ భాషకు సాధ్యం కాని ప్రక్రియ అని పెద్దపల్లి అదనపు కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్‌లాల్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని తెలుగు పద్య కవితా సదస్సు ఆధ్వర్యంలో శనివారం స్థానిక అద్వైత ఇంటర్నేషనల్ పాఠశాలలో సుప్రసిద్ధ సంస్కృతాంధ్ర ద్రావిడ జ్యోతిష వాస్తు పండితుడు గోవర్ధన రాఘవాచార్యులు స్మృత్యర్థం ప్రముఖ సాహితీవేత్త, అవధాని డాక్టర్ గంద్ర లక్ష్మణ రావు నిర్వహించిన అష్టావధాన కార్యక్రమంలో జీవీ శ్యాంప్రసాద్ లాల్ పాల్గొని మాట్లాడారు. గోవర్ధన రాఘవాచార్యులు స్మృతి కార్యక్రమంలో అవధాన ప్రక్రియను కొనసాగిస్తున్నందుకు నిర్వాహకులను అభినందించారు. డెబ్భై ఏళ్ల వయసులో అవధానాన్ని ప్రారంభించడం గంద్ర లక్ష్మణరావుకే చెల్లిందని, ఇది చాలా అరుదైన విషయమన్నారు. విశిష్ట అతిథిగా వివేకానంద విద్యానికేతన్ చైర్మన్ సొగాని కొమురయ్య హాజరు కాగా, కార్యక్రమానికి సమన్వయకర్తగా కేఎస్ అనంతాచార్య, రామక విఠల్ శర్మ సభాధ్యక్షత వహించారు. అవధానంలో పృచ్ఛకులుగా సుదర్శనం వేణు, రాజా రామ్మోహన్ శర్మ, గాజుల రవీందర్, తత్వాది ప్రమోద్, కాండూరి వెంకటేశ్వర్లు, బీవీఎన్ స్వామి, శేషం శ్రీనివాసాచార్యులు, బీఎన్నార్ శర్మ, నీలగిరి అనిత, గోవర్ధనం శేషాచార్యులు వ్యవహరించగా, సర్వవైదిక సంస్థానం ట్రస్ట్ ఉపకులపతి శ్రీభాష్యం వరప్రసాద్, కవులు రచయితలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంద్ర లక్ష్మణరావుకు తెలుగు పద్య కవితా సదస్సు ఆధ్వర్యంలో 'అవధాన ధురీణ' బిరుదును శ్యాంప్రసాదల్ లాల్ ప్రదానం చేసి సత్కరించారు.

జిల్లా కేంద్రంలో పోలీసుల తనిఖీలు

రాంనగర్, ఆగస్టు 10 : కరీంనగర్ పోలీసు కమిషనరేట్‌లో నిషేధిత గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడానికి కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు శనివారం బస్టాండ్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో కరీంనగర్ వన్ టౌన్ సీఐ సరిలాల్, సిబ్బందితో పాటు నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జగిలం (లియో) తో డాగ్ హాండ్లర్ కానిస్టేబుల్ ఏ శంకర్ కలిసి బస్టాండ్, పలు పార్సెల్ ఆఫీసులు, కిరాణా షాపులు, పాన్ షాప్‌లు, కొన్ని అనుమానిత ప్రదేశాల్లో తనిఖీలు చేపట్టామని తెలిపారు. ఎవరైనా మత్తు పదార్థాలు కలిగి ఉన్నా, లేక విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు తమవంతు బాధ్యతగా వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలన్నారు. కమిషనరేట్ వ్యాప్తంగా ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

వీణవంక, ఆగస్టు 10: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని జమ్మికుంట ఎక్సైజ్ సీఐ మాధవి పిలుపునిచ్చారు. వల్భాపూర్ గ్రామంలో శనివారం ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవంలో భాగంగా స్థానిక గీత కార్మికులతో కలిసి ఈత, తాటి మొక్కలను నాటారు. ఎక్సైజ్ ఎస్ఐ సౌమ్య, వల్భాపూర్ గౌడసంఘం అధ్యక్షుడు పెరుమాండ్ల సమ్మయ్య, హెడ్ కానిస్టేబుల్ ఐలయ్య, సిబ్బంది ఫయాజ్, శైలజ, సాయి, కృష్ణారెడ్డి, భరత్ పాల్గొన్నారు.

గడపగడపకూ పోస్టల్ పథకాలు

రామడుగు, ఆగస్టు 10: గడపగడపకూ పోస్టల్ పథకాలను అందించడమే లక్ష్యంగా డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ (ప్రోగ్రాం(డీసీడీపీ) పేరిట గ్రామాల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ నార్త్ సబ్‌డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. దేశరాజ్‌పల్లిలో శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ప్రతి పౌరుడికీ ఆర్థిక ప్రయోజనం చేకూర్చే పథకాలు, సేవలపై వివరించారు. తపాలాశాఖ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొత్త ఖాతాదారులకు పాసుపుస్తకాలను అందించారు. కార్యక్రమంలో పోస్టల్ ఎంపోలు దాది మల్లేశం, మర్రి శేఖర్, దేశరాజ్‌పల్లి బ్రాంచి పోస్టుమాస్టర్ జానంపేట మారుతి, కొత్తపల్లి సబ్‌పోస్టుమాస్టర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో లారీ డ్రైవర్ ఆత్మహత్య

చొప్పదండి, ఆగస్టు 10: పట్టణంలోని బాలాజీ నగర్‌కు చెందిన మురుకుట్ల రమేశ్ (49) అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ అనూష తెలిపిన వివరాల ప్రకారం.. మురుకుట్ల రమేశ్ కొంత కాంగా లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఒక ఫైనాన్స్ కంపెనీలో లోన్ తీసుకొని రూ.5 లక్షలకు ఒక లారీ కొన్నాడు. సంవత్సరం తర్వాత రూ.12 లక్షలతో మరొక లారీ కొని లోన్ డబ్బులకు సంబంధించి కిస్తీలు కడుతూ వచ్చాడు. రెండు నెలలుగా వర్షాల కారణంగా లారీలు నడవనందున కిస్తీలకు డబ్బులు లేక కట్టలేకపోయాడు. సదరు ఫైనాన్స్ కంపెనీ వ్యక్తులు రమేశ్ ఇంటికి వచ్చి గొడవ చేసి అవమానకరంగా మాట్లాడడంతోపాటు, కిస్తీలు కట్ట కపోతే లారీలు తీసుకెళ్తాం అని హెచ్చరించారు. అదే విషయం మనసులో పెట్టుకొని రమేశ్ జీవితంపై విరక్తి చెంది గురువారం పురుగుల మందు తాగగా కరీంనగర్‌లోని హాస్పిటల్‌లో చేర్పించారు. చికిత్స పొందుతూ రమేశ్ శుక్రవారం సాయంత్రం మృతి చెందాడు. మృతుడి భార్య రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అనారోగ్యంతో యువకుడు..

సైదాపూర్, ఆగస్టు 10: రాయికల్ గ్రామంలో కొలకాని రాజు (32)అనే యువకుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ ఆరోగ్యం తెలిపిన వివరాల ప్రకారం.. రాజు కొద్ది కాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. ఎన్ని దవాఖానలు తిరిగినా నొప్పి తగ్గలేదు. ఈ తరుణంలో ఉదయం కడుపు నొప్పి విపరీతంగా రావడంతో ఇంటి ముందున్న రేకుల షెడ్డులో ఉరేసుకున్నాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

చిగురుమామిడి, ఆగస్టు 10: మండలంలోని రేకొండ గ్రామంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు కరీంనగర్‌కు చెందిన ది ఆప్టిక్ జోన్ మల్టీ బ్రాండెడ్ ఆప్టికల్స్ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. ఉచితంగా కంటి పరీక్షలు చేయడంతో పాటు అవసరమైన వారికి అద్దాలు తక్కువ ధరకు ఇవ్వనున్నట్లు పేర్కొంది. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు పంచాయతీ కార్యాలయంలో కొనసాగే ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించింది.

బదిలీపై వెళ్లిన అధికారులకు సన్మానం

సైదాపూర్, ఆగస్టు 10: వెన్నెంపల్లి గ్రామకార్యదర్శి పోరెడ్డి నరేందర్ రెడ్డి, ప్రత్యేక విజేందర్ రావు ఇటీవల బదిలీపై వెళ్లగా, శనివారం వారిని గ్రామపంచాయతీలో నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఇక్కడ సింగిల్ విండో చైర్మన్ బిల్లా వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సారబుద్ల ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బిడి పద్మా రవీందర్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ బిల్లా రాజిరెడ్డి తదితరులున్నారు.

ఆర్థిక సాయం అందజేత

చొప్పదండి, ఆగస్టు 10: పట్టణంలోని లారీ డ్రైవర్ మురుకుట్ల రమేశ్ ఆత్మహత్య చేసుకోగా, తక్షణ సాయంగా అతడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రూ. 5 వేలను మండల కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేశ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్ట ణాధ్యక్షుడు ముద్దం తిరుపతి, బీసీ సెల్ జిల్లా ప్రధా